## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బలాన్ పూర్ గ్రామస్తులు

- తెలంగాణలో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే
- కార్యకర్తలను కడుపులోపెట్టి చూసుకుంటాం
- కండువాలు కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సి కె న్యూస్:** బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు ఫడ్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో కేంద్రే బాలాజీ ఈరోజు బిజెపి పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మండలంలోని బలాన్ పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తులసిరాం ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు మరియు పలువురు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... రానున్నది ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని తెలిపారు. ప్రతీ పల్లెల్లో కేసీఆర్ గారే రావాలని కోరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ విషయంలో ఎమ్మెల్యే గారి స్పష్టమైన వైఖరి తెలపాలని డిమాండ్.




**సి కె న్యూస్:** నూతనంగా ఏర్పాటైన సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ఎమ్మెల్యే గారు సహకరించాలి.

12 గ్రామపంచాయతీలతో మరియు అత్యధికంగా ఆదివాసి వెనుకబడిన తరగతుల వారు ఈ మండలంలో అత్యధికంగా కలరు. ఇచ్చటి ప్రాంత ప్రజలు వారి పిల్లల భవిష్యత్తు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించడం జరుగుతుంది. మరి సోనాల మండలంలో ఎలాంటి రెసిడెన్షియల్ స్కూల్ గాని. ఏ ఇతర స్కూళ్ళు గాని.

జూనియర్ కాలేజీ లేని మండలం ఏదైనా ఉన్నదంటే. అది సోనాల మండలం మాత్రమే. ఇట్టి విషయాలు తెలిసినా కానీ ఎమ్మెల్యే గారు మా మండలాన్ని మరిచిపోవడం తగదు. జిల్లా నుండి సోనాల ప్రతిపాదన లేకపోవడం విచారకరం.

ఇక్కడ తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు కావలసిన స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న. మా సోనాల మండలం ప్రతిపాదనలు పంపకపోవడం.

ఇబ్బందికర విషయం.

ఇకనైనా గౌరవ ఎమ్మెల్యే గారు .

సోనాల మండల కేంద్రానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం.

మండల కేంద్రంలో ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతి పథకాలు . ఈ ప్రాంత వాసులకు చెందినట్లు చర్యలు ఎమ్మెల్యే గారు చొరవ తీసుకోవాలని ఒక ప్రకటనలో కోరడం జరిగింది.

## CM రేవంత్ రెడ్డి కొత్తకోట పర్యటన విజయవంతం.. పకడ్బందీ భద్రతతో ప్రశాంత వాతావరణం



**వనపర్తి, సి కె న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొత్తకోట పర్యటన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. వనపర్తి జిల్లా పోలీస్ యంత్రాంగం చేపట్టిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లే ఇందుకు కారణమయ్యాయి.

బహుళస్థాయి భద్రతా వలయం

జోగులాంబ జోన్–7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ సునితా రెడ్డి నేతృత్వంలో 850 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో విస్తృత భద్రత కల్పించారు. హెలిప్యాడ్ నుండి సభా వేదిక వరకు, రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ సహా ప్రతి విభాగంలోనూ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

కలెక్టర్, ఎస్పీల ప్రత్యక్ష పర్యవేక్షణ

భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునితా రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఎస్పీ సునితా రెడ్డి స్వయంగా ఫీల్డ్‌లో పర్యవేక్షిస్తూ అధికారులకు కీలక సూచనలు చేశారు. ఆమె వ్యూహాత్మక ప్రణాళిక, జిల్లా యంత్రాంగ సమన్వయంతో సీఎం పర్యటన సజావుగా సాగింది.

ఘన స్వాగతం, సిబ్బందికి అభినందనలు

సీఎం రేవంత్ రెడ్డికి డీఐజీ చౌహాన్, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునితా రెడ్డి, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం బందోబస్తు విధుల్లో పాల్గొన్న ప్రతి పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

"ప్రతి ఒక్కరి కర్తవ్యనిబద్ధత, క్రమశిక్షణ వల్లే సీఎం పర్యటన విజయవంతమైంది. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి" అని ఎస్పీ సునితా రెడ్డి పిలుపునిచ్చారు.

# ఫోటోలకే పరిమితమైన తనిఖీలు..

- తూతూ మంత్రంగా అధికారుల పర్యవేక్షణ
- ప్రభుత్వ ధర రూ.266.. అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారంటూ రైతుల ఆరోపణ
- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్), గ్రోమోర్‌లో ప్రభుత్వ ధరకే విక్రయాలు..
- ప్రైవేట్ దుకాణాల్లోనే అధిక ధరల వసూళ్లు జరుగుతున్నాయని రైతుల ఆవేదన




**జఖ న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 16 2026:** సకాలంలో వర్షాలు కురవక పంటలు ఎండిపోతాయేమోనన్న ఆందోళనతో ఇప్పటికే రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరలకు యూరియా విక్రయిస్తున్నారనే ఆరోపణలు రైతులను మరింత కలవరపెడుతున్నాయి. ప్రకృతి ఒకవైపు పరీక్షిస్తుంటే, మరోవైపు అధిక ధరల భారం రైతుల నడ్డివిరుస్తోందని వారు వాపోతున్నారు.

మండలంలోని కొన్ని ఫెర్టిలైజర్ దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం 45 కిలోల యూరియా బస్తాకు గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పీ) రూ.266గా నిర్ణయించినప్పటికీ, కొన్ని ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో ఒక్కో బస్తాకు రూ.300 లేదా అంతకుమించి వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. అయితే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్), గ్రోమోర్ కేంద్రాల్లో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా విక్రయిస్తున్నారని, సమస్య ప్రధానంగా కొన్ని ప్రైవేట్ దుకాణాల్లోనే ఉందని పేర్కొంటున్నారు.

ప్రస్తుతం యూరియా పంపిణీ యాప్ ద్వారా జరుగుతోంది. రైతులు తమ భూమి వివరాల ఆధారంగా నమోదు చేసుకుని ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా పొందుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా అధిక మొత్తాన్ని వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

అంతేకాకుండా, రైతుల నుంచి రూ.300 వరకు నగదు వసూలు చేస్తున్నప్పటికీ, బిల్లులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన రూ.266 ధరకే యూరియా విక్రయించినట్లు నమోదు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో రైతులు వాస్తవంగా చెల్లిస్తున్న మొత్తం, బిల్లులో నమోదవుతున్న ధర మధ్య వ్యత్యాసం ఉంటోందని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు.

ఇదే పరిస్థితి కేవలం యూరియా విక్రయాలకే పరిమితమా? లేక ఇతర ఎరువులు, పురుగుమందులు, సూక్ష్మ పోషకాల విక్రయాల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి వసూళ్లు జరుగుతున్నాయా? అనే అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. అన్ని ఫెర్టిలైజర్ దుకాణాల్లో ధరలు, బిల్లులు, స్టాక్ రికార్డులు, విక్రయాల నమోదుపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎరువుల దుకాణాలపై అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ, అవి కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని రైతులు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ధరలు, బిల్లుల జారీ, నిబంధనల అమలును క్షుణ్ణంగా పరిశీలించడం లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపిస్తున్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్), గ్రోమోర్ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా అందుబాటులో ఉండగా, కొన్ని ప్రైవేట్ దుకాణాల్లో మాత్రమే అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయించినట్లు తేలితే సంబంధిత దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి విక్రయానికి సరైన బిల్లు జారీ చేసేలా కఠినంగా నిబంధనలు అమలు చేయాలని కోరుతున్నారు.

## సిరిచెల్మ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.



- 156 బైక్స్, 2 ఆటోలు, 8 కార్లు, బొలెరో వాహనాలు స్వాధీనం.
- 1 క్వింటాల్ గుల్బారం (అమ్మోనియం బై కార్బోనేట్), 2 వందలకు పైగా లిక్కర్ బాటిల్స్ స్వాధీనం, 2 కేసులు నమోదు.
- అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు.
- ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ
- అసంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే 8712659973 కి వాట్సప్ ద్వారా తెలియజేయాలి.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**సి కె న్యూస్:** ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామం నందు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు 120 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 156 ద్విచక్ర వాహనాలు, 2 ఆటో లను, 8 కార్లు, బొలెరో లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నెంబర్ ప్లేట్ లేని 3 వాహనాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్రమంగా కల్తీ కల్లు తయారు చేయడానికి ఉపయోగపడే ముడి సరుకు అమ్మోనియం బైకార్బొనేట్ ఒక క్వింటల్ వరకు స్వాధీనం చేసుకొని నిందితుడు సురేందర్ గౌడ్ పై కేసు నమోదు చేస్తున్నట్లు , అదేవిధంగా అక్రమ మద్యం అనుమతులు లేకుండా విక్రయిస్తున్న పి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి వద్ద దాదాపు 200 బాటిల్ల మద్యం లభించినట్లు అతనిపై ఇచ్చిన పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సక్రమంగా జీవించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా, సత్ప్రవర్తనతో మెదలాలను తెలిపారు. గొడవలకు దారి తీసేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వీడిసి అక్రమాలు, బలవంతపు వసూళ్లు, నంబర్ ప్లేట్లు లేకుండా తిరగడం, దొంగ వాహనాలను కొనుగోలు చేయడం లాంటివి చేయవద్దని తెలిపారు. ఇదివరకే కేసులలో నమోదైన వారిపై సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని, మిగిలిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ ప్రజలు నేరాలు చేసే వారి సమాచారం 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చుని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటినుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ఎన్ వెంకట నరసయ్య, ఎ ఆర్ డిఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి,టి మురళి, ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డగా ఎమ్మెల్యే.. వ్యవసాయ క్షేత్రంలో మేఘారెడ్డి పర్యటన



**దొడగుంటపల్లి, సి కె న్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఉదయం దొడగుంటపల్లి శివారులో ఉన్న తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.

తోటలు, పశువుల పరిశీలన

ఈ సందర్భంగా క్షేత్రంలోని కొబ్బరి, మామిడి, జామ తోటలను పరిశీలించిన ఆయన మొక్కల ఎదుగుదలపై ఆరా తీశారు. అనంతరం గోశాలలోని ఆవులకు స్వయంగా అరటిపండ్లు తినిపిస్తూ వాటి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయమే జీవన విధానం

వృత్తిరీత్యా ప్రముఖ కాంట్రాక్టర్ అయినా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో తీరిక లేకుండా ఉన్నా మేఘారెడ్డికి వ్యవసాయంపై మక్కువ తగ్గలేదు. రైతు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన వ్యవసాయాన్ని జీవితంలో భాగంగానే భావిస్తారు. పంటలతో పాటు పశుసంపద అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

రైతులకు అండగా

ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం బిజీగా ఉండే ఎమ్మెల్యే, సమయం దొరికినప్పుడల్లా క్షేత్రానికి వచ్చి పంటలు, పశువులను చూసుకుంటారు. రైతు కష్టాలు ప్రత్యక్షంగా తెలిసిన నాయకుడిగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే పునాది అనే నమ్మకంతో రైతులకు అండగా నిలుస్తున్నారు.

"ప్రజాసేవ బాధ్యత, వ్యవసాయం జీవన విధానం" అని నమ్మే ఎమ్మెల్యే మేఘారెడ్డి రైతు సంక్షేమం, పశుసంపద పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఒప్పంద వ్యవసాయ భూమిని ఇప్పించకుండా,కేసు నమోదు చేయకుండా అన్యాయం చేస్తున్నారు.కామ లావణ్య



**సీకే న్యూస్ జూలై 16 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** వ్యవసాయ పానాది విషయంలో మొదటి ఒప్పందాన్ని ఖాదర్ చేయకుండా,దానికి తగిన న్యాయం చేయండి అని స్థానిక ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన పోలీసులు కేసులు నమోదు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కామ లావణ్య ఆరోపించారు. గురువారం మండలంలోని ధర్మపురం గ్రామంలో ఈ విషయంపై పత్రిక విలేకరుల సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. గ్రామంలోని సర్వే నెంబర్ 325 లోగల ప్రధాన రహదారి భూమి నుండి మూడు గుంటల నర భూమిని పైన ఉన్న వ్యక్తుల భూములకు పానాది కింద ఇస్తే అందుకు బదులుగా రెండింతలు 7 గుంటల భూమిని ఇస్తానని హామీ ఇవ్వడమే కాకుండా పై ఉన్న భూముల వ్యక్తుల నుండి పానాది ఈసా కింద నేరుగా డబ్బులను చెల్లిస్తానని చెప్పి,అందుకు న్యాయం చేయకపోవడమే కాకుండా దౌర్జన్యం చేస్తున్న వ్యక్తులపై కేసును నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకపోవడం చాలా బాధాకరమని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇందులో ధర్మపురం మాజీ సర్పంచ్ మరికొందరు గ్రామ పెద్దలు వారి పలుకుబడిని ఉపయోగించి నాకు రావలసిన భూమిని, డబ్బులను ఇప్పించకుండా తీవ్ర ఇబ్బందులకు మనోవేదనకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబంమని, కూలి, నాలి చేసుకుంటూ బ్రతుకులు ఈడుస్తున్న మాకు ఇంతటి అన్యాయం గురించి ఎంత వివరించిన ఎందుకు సంబంధించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి,న్యాయం చేయాలని ఎంత వేడుకున్నా మా బోటి వాళ్లకు న్యాయం అందని ద్రాక్ష గానే మిగిలిందని వాపోయారు. ఇప్పటికైనా మాకు న్యాయం చేసి ఆదుకోవాలని లేనిపక్షంలో ఇదే భూమిలో ఆత్మహత్య చేసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. దయచేసి జిల్లా కలెక్టర్, ఆర్డీవో,ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మాపై దయ చూపి,మాకు రావలసిన భూమిని,ఇస్తానన్న ఈసా డబ్బులను ఇప్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# రోడ్డెక్కిన గిరిజన గురుకుల విద్యార్థినులు

**పేద, గిరిజన బాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలోనే చదువు కంటే కష్టాలే ఎక్కువయ్యాయని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు.**



సికే న్యూస్ ప్రతినిధి దుర్గం మురళి గంగారం జులై 16
పేద, గిరిజన బాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలోనే చదువు కంటే కష్టాలే ఎక్కువయ్యాయని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలపై గురువారం విద్యార్థినులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడిచినా తాగేందుకు స్వచ్ఛమైన నీరు అందడం లేదని, వినియోగానికి తగిన బాత్రూంలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినులు ఆరోపించారు. ఉదయం నిద్రలేవగానే వాష్‌రూమ్‌కు వెళ్లాలన్నా నీళ్లు లేవు, బాత్రూములు వాడలేం. తాగడానికి కూడా మంచినీళ్లు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో చదువు ఎలా సాగుతుంది? అంటూ పలువురు విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. బాత్రూం వినియోగానికి లేకపోవడంతో బహిర్భూమికి వెళ్లాల్సి వస్తోందని, అక్కడ పాముల సంచారం ఉండటంతో భయాందోళనల మధ్య కాలం గడుపుతున్నామని వారు తెలిపారు. సమస్యను పలుమార్లు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపలేదని ఆరోపించారు. టాయిలెట్స్ మరమ్మతుల కోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.10 చొప్పున వసూలు చేశారని, అయినప్పటికీ పనులు చేపట్టలేదని విద్యార్థినులు పేర్కొన్నారు. అలాగే సమస్యలు బయటకు చెబితే అంతర్గత మార్కులు తగ్గిస్తామని, బయట చెప్పవద్దని ప్రిన్సిపాల్ హెచ్చరించారని కూడా ఆరోపించారు. ఈ కారణంగా ఇంత కాలం మౌనంగా ఉన్నామని, ఇక భరించలేక రోడ్డెక్కామని చెప్పారు. ఆందోళన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడ ఎస్సై రాజ్‌కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించి విద్యార్థినులకు ధైర్యం చెప్పారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు బానోత్ రూప్ సింగ్ సమస్యను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సీతక్క వెంటనే స్పందించిన మంత్రి సీతక్క విద్యార్థినులతో ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలు తేలిన మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే తాగునీరు తదితర సమస్యలను 12 గంటల్లో పరిష్కరించేలా అధికారులను ఆదేశిస్తామని, "మీకు నేను అండగా ఉంటాను.. ఎలాంటి భయం అవసరం లేదు" అంటూ విద్యార్థినులకు భరోసా కల్పించారు. మంత్రి హామీతో విద్యార్థినులు తమ ఆందోళనను విరమించారు. అయితే గురుకులంలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, విద్యార్థినులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని వారు కోరుతున్నారు.

## కాంగ్రెస్ వైఎస్ఆర్ హయాంలో ప్రాజెక్టుల అవినీతి - కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల ప్రగతి

- **సీతారామ ప్రాజెక్టును సాకారం చేసిన దార్శనికుడు కేసీఆర్**
- **మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



సి కె న్యూస్ ప్రతినిది:ఆనాడు కాంగ్రెస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అవినీతి, దోపిడీకి గురై కునారిల్లిన ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులకు కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుగా పునర్జీవం పోసి ప్రగతి పథంలో నడిపించారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుని జలయజ్ఞం అని ధనయజ్ఞంగా మార్చి మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేసి ప్రాజెక్టులను అవినీతి, అక్రమాలకు నిలయాలుగా మార్చిందని విమర్శించారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి గోదావరి జలాలను ఒడిసిపట్టి 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వేగంగా పనులు చేపట్టిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.9 వేల కోట్లు వెచ్చించి, 100 కిలోమీటర్లకు పైగా ప్రధాన కాలువలు, పంప్ హౌస్‌లు, పైప్‌లైన్లు, ట్రాన్స్‌మిషన్ వ్యవస్థలను నిర్మించామని, అధిక సామర్థ్యం గల మోటార్లు, ఆధునిక యాంత్రిక పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రాజెక్టు పనుల్లో గణనీయమైన పురోగతి సాధించామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు.
భూసేకరణ, అటవీ, పర్యావరణ అనుమతులు వంటి క్లిష్టమైన అంశాలను పరిష్కరించి, ప్రాజెక్టు నిర్మాణాన్ని 90 శాతం వరకు పూర్తి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతాంగానికి సాగర్ ఆయకట్టుకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించడం, వ్యవసాయాభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా కేసీఆర్ సీతారామ ప్రాజెక్టును రూపుదిద్దారని పేర్కొన్నారు.
ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు సీతారామ ప్రాజెక్టుకు తాము ఎంత మేర నిధులు ఖర్చు చేశారో చేసిన కృషి ఏమీ లేక ప్రజలకు చెప్పుకునే విషయాలు లేకపోవడంతో కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులనే తమ ఘనతగా చెప్పుకునే ప్రయత్నం కాంగ్రెస్ మంత్రులు చేయడం ప్రజలను మోసం చేయడమేనని ఎవరి కృషి ఏమిటో వాస్తవాలు ప్రజలకు స్పష్టంగా తెలుసని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

## నకిలీ పత్రాలు సృష్టించి స్థలం కబ్జా చేసిన కేసులో తండ్రి కొడుకులపై కేసు నమోదు.

- **కొడుకు అరెస్టు, తండ్రి పరారీ.**
- **నకిలీ పత్రాలు సృష్టించి బ్యాంకును సైతం మోసం చేసిన నిందితులు.**
- **ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్.**
- **నకిలీ పత్రాలను సృష్టించడానికి సహకరించిన వారిపై దర్యాప్తు.**
- **నిందితుల వివరాలు**

సి కే న్యూస్:1) రంగినేని శ్రీనివాస్(40) ం/శ్రీ సూర్య ప్రకాష్, శాంతినగర్ ఆదిలాబాద్.
2) రంగినేని సూర్య ప్రకాష్ ం/శ్రీ బాల కిషన్, శాంతినగర్ ఆదిలాబాద్.
వివరాలలో
1979 సంవత్సరంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన గృహిణి సుష్మ బేల ఌ/శ్రీ ధరమ్ చంద్ చౌదరి అను మహిళ శాంతినగర్ లో బొక్కల్ గూడ నం 1 లో గల ప్లాట్ నెంబర్ 4 సి క్లాస్ ప్రాంతంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన గాదె నారాయణ వద్ద స్థలాన్ని కొనుగోలు చేసింది, ఈ స్థలానికి మున్సిపాలిటీ కార్యాలయం ద్వారా ప్రొసీడింగ్స్, మ్యుటేషన్, డోర్ నెంబర్ కేటాయించబడ్డాయి. ఈ స్థలాన్ని 2016 సంవత్సరంలో నిందితుడు రంగినేని సూర్య ప్రకాష్ కు మూడు సంవత్సరాల వ్యవధికి లీజుకు అప్పజెప్పింది. 2019 సంవత్సరంలో లీజు పూర్తయిన తర్వాత తిరిగి స్థలాన్ని అప్పగించవలసి ఉంటుంది. ఈ ఒప్పందం ప్రకారం మున్సిపాలిటీ అనుమతితో తాత్కాలిక నివాసాన్ని మాత్రమే ఏర్పరచవలసి ఉంటుంది. కానీ నిందితుడు ఎటువంటి మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అక్రమంగా ఇల్లును నిర్మించి, ఆ స్థలాన్ని ఎలాగైనా ఆక్రమించాలనే దురుద్దేశంతో, దానికి 1983 సంవత్సరానికి చెందిన మున్సిపల్ చైర్మన్ లక్ష్మణరావు పేరుపై, మున్సిపాలిటీ కౌన్సిల్ జారీ చేసినట్లుగా, చైర్మన్ మరియు కౌన్సిలర్ల నకిలీ సంతకాలు నకిలీ స్టాంపులతో నకిలీ ప్రొసీడింగ్ పత్రాలను సృష్టించి, దానికి నకిలీ పట్టా సర్టిఫికెట్ ను సృష్టించారు. దీనికి 2009లో నకిలీ మున్సిపాలిటీ పర్మిషన్ పత్రాలను సృష్టించి, ఈ పట్టా సర్టిఫికెట్ సహాయంతో రంగనేని సూర్యప్రకాష్ పేరుపై ఉన్న భూమిని గిఫ్ట్ డీడ్ ద్వారా రంగనేని శ్రీనివాస్ పేరుపై 2023 సంవత్సరంలో మార్చుకున్నారు.
వెంటనే ఈ నకిలీ పత్రాలను ఉపయోగించి ఎస్బిఐ సిసిఐ బ్రాంచ్ బ్యాంక్ ద్వారా సోలార్ బిజినెస్ చేస్తామని 49 లక్షల లోను తీసుకున్నారు. దీనికి సంబంధించిన కిస్తీలు చెల్లించని పక్షంలో ఎస్బిఐ బ్యాంకు వారు గత వారం రోజుల క్రితం పేపర్ నందు ఛీూా చేస్తామని ప్రకటన చేయడంతో బాధితులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారిని సంప్రదించి న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగిందని ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ నకిలీ పత్రాలు సృష్టించిన నిందితులను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని వారిని గౌరవ న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.
నకిలీ పత్రాలను సృష్టించడంలో సహాయపడ్డ నిందితులపై దర్యాప్తు కొనసాగుతుందని ఈ దర్యాప్తునందు పాలుపంచుకున్న నిందితులు ఎవరైనా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



## మారుతిగూడ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



**గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు -- 1 లీటర్ గుడుంబా, తయారీ సామగ్రి స్వాధీనం**

**40 వాహనాలు స్వాధీనం -- మహువా పూల పులిసిన ద్రావణాన్ని ధ్వంసం చేసిన పోలీసులు**

**అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

సి కే న్యూస్:బేలా మండలంలోని మారుతిగూడ గ్రామంలో గురువారం తెల్లవారుజామున ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి శాంతిభద్రతల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు 1 లీటర్ గుడుంబాను, గుడుంబా తయారీకి వినియోగిస్తున్న పాత్రలు, సామగ్రిని ధ్వంసం చేశారు. అలాగే గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన మహువా పూల పులిసిన ద్రావణాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. గ్రామంలో వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి పలు నిబంధనలు ఉల్లంఘించిన 40 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని అన్నారు. గ్రామంలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ జి. శ్రావణ్ కుమార్, ఎస్ఐలు మధుకృష్ణ, గౌతమ్, పీర్ సింగ్ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో నూతన సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.





సీకే న్యూస్ జూలై 16 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ గ్రామంలోని సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మొదటి ప్రారంభోత్సవం ధర్మసాగర్ లోని స్నేహ కాలనీ నూతన సీసీ రోడ్డు ప్రారంభించినారు ,తదనంతరం ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం కొలిపాక దుర్గయ్య, అల్లాడి కనకయ్య ,ముప్పారపు సాంబరాజు ,గాజుల వెంకటేశ్వర్లు వారి గృహాలను ప్రారంభించినారు ,తర్వాత ధర్మసాగర్ బొడ్రాయి వద్దనున్న సిసి రోడ్డు ,రావుల భూపాల్ రెడ్డి గల్లి సిసి రోడ్డు , మోడల్ కాలనీ సి సి రోడ్డు ప్రారంభోత్సవం చేసినారు. తదనంతరం సభా సమావేశంలో ధర్మసాగర్ స్థానిక సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అభివృద్ధి పనులు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా మన గ్రామంలో 92 లక్షల నిధులతో మన ధర్మసాగర్ ప్రజలకు అందించినందుకు కృతజ్ఞతలు తెలియపరచినారు, గ్రామంలో త్రాగునీటి సమస్యగా కొరతగా ఉన్నది ,ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీలో వాటర్ ట్యాంకులను నూతనంగా రెండు ఏర్పాటు చేయాలని కోరారు, ధర్మసాగర్ రైతులు చెరువును ఆనుకొని ఉన్న రైతులందరికీ పంటలు పండించుకోవడానికి నక్కల తూము నుండి సాగునీరు అందించాలని ,మా ధర్మసాగర్ రైతులకు మీరు ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు.
స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏవైతే చెప్పినారో అన్నిటిని తూచా తప్పకుండా పనులు చేస్తున్నారని, ప్రతి పేదవాళ్లు సన్న బియ్యం ఆహారం తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం ఇస్తున్నారు, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ ఫలాలను అందిస్తున్నారు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహానికి ఉచిత కరెంటు, రైతులకు పంటల కావాల్సిన వన్ని అందిస్తున్నారని, ప్రతి పేదవాడు గుడిసెలో, రేకుల ఇంటిలో ఉండకూడదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి 5 లక్షల వరకు డబ్బులు ఇచ్చి, ఇళ్ల నిర్మాణం చేస్తున్నారని, ప్రతి పేదవాడి కళ నెరవేరాలని ఆకాంక్షతో, చిత్తశుద్ధితో రాష్ట్రమును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఇండ్ల విషయంలో ప్రభుత్వ అధికారులు అందరూ ఇండ్లు లేని ప్రతి పేదవాడిని గుర్తించి వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలి, ఇండ్ల విషయంలో పేదవారు మధ్యవర్తులతో కూడి , డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ముఖ్యంగా గ్రామపంచాయతీ సర్పంచులు ప్రత్యేక దృష్టి పెట్టి ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టాలని, ధర్మసాగర్ గ్రామం పెద్దది రెండవ విడతలో 100 ఇండ్లు మంజూరు చేస్తున్నానని, ఈ అవకాశమును ధర్మసాగర్ పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు ,ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ గ్రామ సర్పంచ్లు, ధర్మసాగర్ మండలంలోని ప్రస్తుత సర్పంచులు, ప్రస్తుత ఉపసర్పంచులు ,కోపరేటివ్ మాజీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

- **ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుంది - ఆడే గజేందర్**



సి కే న్యూస్:నేడు సోనాల మండలంలోని సాకెర గ్రామానికి చెందిన రాథోడ్ సుజాత -- రంజిత్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసాన్ని అందించడం ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు ఆయన వెంట ఆత్మ చైర్మన్ గొల్ల రాజు యాదవ్ మండల సర్పంచ్ ల అధ్యక్షుడు వినోద్, సర్పంచ్ లు పూజ సంగ్రామ్, శ్రీరామ్,బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ సింగ్ ఐజజ డైరెక్టర్లు పోశెట్టి, హరి సింగ్, మండల అధ్యక్షులు గాజుల పోతన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాఖాజీ,రామచందర్, బీమ్ రావ్ పాటిల్ సుదర్శన్,సోమన్న,రహీం, సంజీవ్,బుక రాములు,సద్దాం,కసిరీ పోతన్న,గుడాలఅనీష్, భూచన్న, తదితరులు పాల్గొన్నారు

# ఎల్లలులేని సేవకు అరుదైన పురస్కారం



- పులిపాటికి "ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు"
- స్వయంగా బహుకరించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- కరోనా కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి చేసిన సేవకు ప్రతిఫలం

సి కె న్యూస్ ప్రతినిధి

ఎల్లలు లేని సేవకు అరుదైన పురస్కారం లభించింది. స్వార్థమెరుగని నిజాయితీకి మరో బహుమానం దక్కింది. తన, మన బేధం లేకుండా ఆపద సమయంలో అందరినీ అక్కున చేర్చుకునే నిస్వార్థమూర్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు "ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు" లభించింది. ఈ పురస్కారాన్ని 16వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో (ఉండవల్లి) ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పులిపాటికి స్వయంగా బహుకరించడం విశేషం. కరోనా కష్ట కాలంలో విష పరిస్థితులను సైతం అధిగమించి మానవాళికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. సాటి మనిషిని సమీపించలేని దుస్థితిలోనూ పులిపాటి బడుగు, బలహీన వర్గాలతో పాటు వివిధ సేవా రంగాల ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించారు. లక్షల ఖర్చును వెచ్చించి ఉదారత చాటారు. అలాగే వైద్య రంగంలోని మెడికల్, పారా మెడికల్ విధ్యనభ్యసించిన సుమారు మూడు వేల మంది విద్యార్థులను వారియర్స్ గా తయారు చేసి కరోనా పాజిటివ్ బాధితులకు ప్రత్యక్ష సేవలు అందించడంలో డాక్టర్ పులిపాటి చొరవ చూపారు. ఆ కష్ట సమయంలో ఎంతో సాహసంతో, నిస్వార్థ చింతనతో డాక్టర్ పులిపాటి ప్రసాద్ అందించిన సేవలకు తాజాగా శిల్ప కళా ఆర్ట్స్ ఇంటర్నేషనల్ అకాడమీ వారు "ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్" అవార్డును ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ పురస్కారానికి ఎంపికైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని తొమ్మిది మంది ప్రముఖుల్లో డాక్టర్ పులిపాటి ఒకరు కావడం విశేషం





## బాబుతో దశాబ్దాల సాన్నిహిత్యం..

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఖమ్మంలోని పులిపాటి విద్యా సంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు మూడు దశాబ్దాల అనుబంధం ఉంది. విద్యార్థి దశలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావుతో అనుబంధం ఏర్పడింది. గండిపేటలో కార్యాలయ కార్యదర్శిగా ఎన్టీఆర్ తో దగ్గరి సాన్నిహిత్యాన్ని పొందగలిగారు. అనంతరం తన పదహారవ ఏట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేస్తూ చంద్రబాబు తలలో నాలుకలా మెలిగారు. అలాంటి చంద్రబాబు చేతుల మీదుగా పులిపాటి ఈ ప్రత్యేక అవార్డును అందుకోవడం విశేషం. విద్యా సంస్థల అధినేతగా, రాజకీయ నేతగా మరింత ఎత్తుకు ఎదగాలని ఈ సందర్భంగా పులిపాటిని సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వదించడం శుభ పరిణామం. అలాగే దేశ రాజకీయాల్లో కీలక నేత, లెజెండరీ లీడర్, డైనమిక్ ఫిగర్ చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా "ఎక్సెలెన్స్ ఇన్ సోషల్ సర్వీస్ అవార్డు"ను అందుకోవడం తన పూర్వ జన్మ సుకృతమని పులిపాటి వ్యాఖ్యానించారు.

## సేవా నిరతికి పురస్కారాలెన్నో...

సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ "జీ తెలుగు" అచీవర్స్ అవార్డును బహుకరించింది. హైద్రాబాద్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పులిపాటికి "జీ తెలుగు అచీవర్స్ అవార్డు"ను బహుకరించారు.

**కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు, మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం, మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు.**

రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది. శ్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది.

నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా

పని చేస్తున్న శ్రీపాదరావు, యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జిలను ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్లు, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు.

**జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన, అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా, వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా "పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు"ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం.**

**పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం. జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున "ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్" అవార్డును పులిపాటి అందుకున్నారు.**

**అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో "మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు"ను ప్రసాద్ దక్కించుకున్నారు. ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు.**

**2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది. తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవార్డును బహూకరించడం నిజంగా సంచలనమే మరి.**

**ఉత్తమ విద్యా సేవలకు గుర్తుగా 2008 మేలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ స్థాయి "వాగ్దేవి విద్యా సంస్థల పురస్కారాన్ని" పులిపాటి అందుకున్నారు**

# ఏన్కూరులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

- అనుమతులు లేకుండా మెడికల్ షాప్ నిర్వహణ
- దుకాణం సీజ్, నిర్వాహకుడిపై కేసు నమోదు



**సికె న్యూస్ : ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జులై 16 2026:** ఏన్కూరు మండలం బీఆర్‌పురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా మెడికల్ షాప్ నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులకు సమాచారం అందింది. దీంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రెడ్డి నేతృత్వంలోని అధికారులు ఆకస్మికంగా మెడికల్ షాపును తనిఖీ చేశారు.

తనిఖీల సందర్భంగా మెడికల్ షాప్ నిర్వహణకు సంబంధించిన లైసెన్స్, అవసరమైన అనుమతి పత్రాలను చూపించాలని నిర్వాహకుడిని అధికారులు కోరగా, ఎలాంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు సమర్పించలేకపోయినట్లు తెలిసింది. దీంతో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం మెడికల్ షాపును అధికారులు సీజ్ చేశారు.

అనంతరం షాప్ నిర్వాహకుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, అనుమతులు లేకుండా మెడికల్ షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఔషధాల విక్రయానికి అవసరమైన అన్ని లైసెన్సులు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# గద్వాల నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువతకు శుభవార్త ..



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో లిదీఖవీ= స్టడీ సర్కిల్ నందు త్వరలోనే గద్వాల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతి యువకులకు పోలీస్ ఎస్.ఐ మరియు కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను అపార అనుభవం గల లెక్చరర్లతో కోచింగ్ సెంటర్ ను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుంది.

అప్లికేషన్లు నమోదు చేసుకోవడానికి తేదీ: 16-7-2026 నుండి తేదీ:23-7-2026 వరకు అప్లికేషన్లు తీసుకొనిబడును..

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు నుండి సాయంకాలం 5:00 గంటల వరకు

అప్లై చేసుకోవడానికి కావలసిన సర్టిఫికెట్లు ...

ఆధార్ కార్డు ...

ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ జిరాక్స్

2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు

ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క యువతి యువకులు సద్వినియోగం చేసుకోగరలు...

పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ .....

9550428742

## విభిన్న ప్రతిభావంతులకు అండగా కూటమి ప్రభుత్వం.

**సీకే న్యూస్ ప్రతినిధి** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 1,750 మంది విభిన్న ప్రతిభావంతులకు త్రీ వీలర్ స్కూటీ వాహనాలను ఉచితంగా అందిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా లోని ఒక్కో నియోజకవర్గానికి 10 వాహనాలు చొప్పున ఏడు నియోజకవర్గాలకు గాను 70 మంది విభిన్న ప్రతిభావంతులకు గాను గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్లు పెంచడం, మరిన్ని సౌకర్యాలు పెంపొందించడం పై దృష్టి పెట్టింది.

అందులో భాగంగానే వారు తమ కాళ్ల పై వారు నిలబడేలాగా త్రీ వీలర్ మోటార్ల వాహనాలను అందజేస్తున్నామన్నారు.

ఒక్కో వాహనాన్ని రూ.1.30 లక్షల విలువతో ఏడు నియోజకవర్గాల్లో రూ. 91 లక్షల విలువైన, రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల్లోనూ 1,750 వాహనాలను రూ. 22.75 కోట్ల విలువైన వాహనాలను గురువారం అందజేస్తున్నామన్నారు. ఇవేగాక మరెన్నో సౌకర్యాలను ప్రభుత్వం తరఫున విభిన్న ప్రతిభావంతులకు అందజేయడం జరుగుతుంది. వీటితో పాటు మేము సిఎస్ఆర్ నిధులతో ద్వారా 1,000 కి పైగా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు గాను వీల్ చైర్లు, త్రి వీలర్ వాహనాలు ఆటోమేటెడ్ బ్యాటరీ త్రీ వీలర్ వాహనాలు, వీల్ చైర్లు పలు ఉపకరణాలను అందజేయడం జరిగింది అన్నారు. తరువాత నశీర్ అహ్మద్ మాట్లాడుతూ మా నియోజకవర్గంలో ఒక విభిన్న ప్రతిభావంతుడిని మొదటి నుంచి గమనిస్తున్నాను అతను కష్టపడి పనిచేసే వ్యక్తిత్వం అతనిదన్నారు. పాల ప్యాకెట్ల విక్రయిస్తూ ఎవరి పై ఆధారపడకుండా అతను సమాజంలో గౌరవ స్థానంలో జీవిస్తూ ఉంటాడన్నారు. అలాంటివారిని చూస్తే నిజంగా ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. అలా కష్టపడి వారికి తోడ్పాటు అందించే విధంగా ప్రభుత్వం త్రి వీలర్ వాహనాలను అందజేయడం నిజంగా ఎంత చక్కటి కార్యక్రమం అన్నారు. అందులో భాగంగానే ఈరోజు గుంటూరు నియోజకవర్గం లోని 70 మందికి త్రీ వీలర్ వాహనాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి మాట్లాడుతూ
ప్రభుత్వం వచ్చిన తర్వాత విభిన్న ప్రతిపవంతుల సమస్యలు వాటి పరిష్కారాల పై ప్రత్యేక దృష్టి పెట్టింది.

# ఎటువంటి బేషజాలు లేకుండా సీతారామ పనులు పూర్తి చేస్తాం : మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి సత్తుపల్లి :** సీతారామ ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన సత్తుపల్లి మండలం యాతాలకుంట టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... తమ ఇందిరమ్మ ప్రభుత్వం ఎటువంటి బేషజాలకు పోకుండా గత పాలకులు నిలిపివేసిన సీతారామ పనులను వేగవంతం చేస్తోందని తెలిపారు. డిజైన్ల మార్పుల పేరుతో కాలయాపన చేసే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. ఈ కరువు కాలంలో కూడా ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల చేసి రైతులకు అండగా నిలిచామని ఆయన వివరించారు.

అనంతరం ఈ సమీక్షలో సీతారామ భూసేకరణ పనుల కోసం వెంటనే 135 కోట్ల రూపాయలను విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన బిల్లులు సిద్ధం చేసి వెంటనే టోకెన్లు పంపాలని కలెక్టర్లను



ఆదేశించారు. పనుల వేగాన్ని బట్టి ఎప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు దివాకర టిఎస్, అంకిత్, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మంత్రులు పర్యటన హడావిడి మాత్రమే కానీ, అభివృద్ధికి మాత్రం నిధులు శూన్యం...



- మంత్రుల పర్యటనపై మీడియా సమావేశంలో మండిపడిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్

**సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్**
గద్వాల నియోజకవర్గానికి మంత్రులు వచ్చిపోతున్నారే తప్పా అభివృద్ధికి మాత్రం నిధులు విడుదల చేయడం లేదని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు.... ఈరోజు లిగద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రుల పర్యటనపై పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు గారు మీడియా సమావేశం నిర్వహించారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

నియోజకవర్గానికి మంత్రులు వచ్చినప్పుడు కాంగ్రెసులో వర్గాల హడావుడి,ఆధిపత్యల పోరు తప్పా గద్వాలకు ఒరిగిందేమీ లేదని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు.... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కనీసం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మంత్రులు నియోజకవర్గంలో పర్యటించడం సిగ్గుచేటు అని అన్నారు..గద్వాల నియోజకవర్గ ప్రజలను రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనూ తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు...ట్రాన్స్ఫర్ల ఓపెనింగ్ కి వచ్చిన ఉపముఖ్యమంత్రి గారు కనీసం మా నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులపై ఎందుకు మాట్లాడలేదని అని ప్రశ్నించారు... ట్రాన్స్ఫార్మర్లు సబ్ స్టేషన్ ఓపెనింగ్ వచ్చిన ఉపముఖ్యమంత్రి గాలి మోటర్లు లో పోవడానికి టైం అయితుందని,చెప్పి,కనీసం నియోజకవర్గ అభివృద్ధి నిధులపై మరియు ప్రజల సమస్యల గురించి మాట్లాడకుండా వెళ్లిపోవడం పై నియోజకవర్గ ప్రజలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పనులే కానీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కనీసం పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయకుండా, కాలయాపన చేస్తున్నారని అన్నారు...ప్రస్తుతం మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు కావడానికి నెలలు పడుతున్నాయని రైతులు పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు......

ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక్క కిలోమీటర్ దూరంలో ఉన్న ర్యాలంపాడు రిజర్వాయర్ లో 4 టీఎంసీల సామర్థ్య ఉన్న ప్రాజెక్ట్ లీకేజీ ప్రాబ్లం ఉన్నది అని 2 టీఎంసీల కు కుదించిన విషయం తెలిసికూడా సందర్శించకపోవడం పై మండిపడ్డారు...

మొన్న ధరూర్ మండల కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సభలో మీ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై సభకు వచ్చిన మహిళలు తిరుగుబాటే మీ ప్రభుత్వ పాలన యొక్క నిదర్శనం అని అన్నారు....

ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, చంటన్న, గువ్వల గోపాల్,మోహన్ యాదవ్,చిత్తరి కిరణ్,కమ్మరి రాము,చక్రీధర్ రెడ్డి,బీచుపల్లి,వెంకటేష్ యాదవ్,తిమ్మప్ప గౌడ్,శ్రీరాములు, పూడూరు రఘు నాయుడు,గంజిపేట
అరవింద్,మాలిక్,రాము,లోకేష్,భాస్కర్,జగదీష్,నరసింహులు , గోవిందు, వీరేష్, రాజు, మహేష్, కృష్ణ, మహేందర్, నరేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# చెప్పిన తేదీ ప్రకారమే శంకర్ విలాస్ ప్రారంభం పెమ్మసాని.





- చిన్నచిన్న సమస్యలను కూడా పూర్తిగా పరిష్కరిస్తున్నాం.
- గుంటూరుకు అదృష్టం కొద్దీ దక్కిన ఆర్ఓబీలు.
- వాటి నిర్మాణానికి అందరూ కట్టుబడి ఉండాలి.
- అందరి సహకారం తోనే ఆర్ఓబిల నిర్మాణం పూర్తి.
- శంకర్ విలాస్ బ్రిడ్జ్ పనుల పరిశీలనలో పెమ్మసాని.

**గుంటూరు, సీకే న్యూస్ ప్రతినిది జులై 16:** నగరంలో నిర్మిస్తున్న శంకర విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ విలాస్ నిర్మాణ పనులతో పాటు స్థానిక శ్యామల నగర్ పనులలో జరుగుతున్న జాప్యాన్ని కూడా ఈ సందర్భంగా పెమ్మసాని వివరించే ప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా
పెమ్మసాని మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం అనుకున్న సమయం లోనే పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు. ఉన్న చిన్న చిన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించుకుంటూ వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నాం. 2 - 3 పిల్లర్ల పనుల నిమిత్తం మిగిలిన అన్ని పనులు వేగంగా సాగుతున్నాయి. మరికొన్ని గడ్డర్లు రావాల్సి ఉంది. రాబోయే ఏడాదిలో పనులన్నింటిని పూర్తిచేసి శంకర్ విలాస్ ను ప్రజలకు అందుబాటు లోకి తీసుకురాబోతున్నాం అన్నారు.

అవసరాన్ని బట్టి లేబర్ ని కూడా పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాం.

గుంటూరు ప్రజల అదృష్టం బట్టి మన జిల్లాలో ఇన్ని ఆర్ఓబీలు నిర్మాణం చేయబోతున్నాం, చేసుకునే అవకాశం దక్కింది. అవకాశానికి మించి కాంపెన్సేషన్ కూడా ఇస్తున్నాము. కానీ శ్యామల నగర్ వద్ద నిర్మాణానికిగానూ కొందరు ఆర్ఓబి వద్దు ఆర్ యూ బి కావాలని అడుగుతున్నారు. దయచేసి అందరూ సహకరిస్తేనే ఒక ప్రాజెక్టు పూర్తవుతుందని మర్చిపోవద్దని మనవి చేశారు. శ్యామల నగర్ కు అందరూ ఒప్పుకుంటే అంగీకరిస్తే ల్యాండ్ అక్విజేషన్ కు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తాం అని వివరించారు.

అనంతరం గల్లా మాధవి మాట్లాడుతూ
ముందుగా చెప్పిన డెడ్లైన్ ప్రకారం శంకర్ విలాస్ పనులను పూర్తి చేస్తాం. మెటీరియల్ అంశాలు గాని, మరిన్ని ఏ అంశాలు అయినా సరే అన్నింటినీ పరిష్కరించి నిర్ణీత సమయం లోనే నిర్మాణం పూర్తి చేస్తాం. ఓవరాల్ గా వంతెన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టు కోవద్దని ఎవరు ఏం చెప్పినా నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో లిప్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్, ఆర్‌డబి ఎస్‌ఈ శ్రీనివాసమూర్తి, రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ కాగ్ ఆర్డినేషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

